# నేడు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మీటింగ్

## -20 అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సమావేశానికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే స్టాండింగ్ కమిటీ సభ్యులకు ఎజెండా అంశాలను అందజేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కోడ్ కారణంగా స్టాండింగ్ కమిటీ సమావేశం గడిచిన రెండు నెలలుగా జరగలేదు. కోడ్ ముగియడంతో ప్రతి వారం జరగాల్సిన స్టాండింగ్ కమిటీపై కమిషనర్ కర్ణన్ దృష్టి సారించారు. ఈ సమావేశంలో 20 అంశాలపై సభ్యులు చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. సనత్‌నగర్ ఇండ్రస్టియల్ ఏరియాలో రూ.2.1 కోట్లతో వరద నీటి కాలువ అభివృద్ధి, ఒవైసీ జంక్షన్ ఫ్లై ఓవర్ డౌన్ ర్యాంపు నిర్మాణంలో భాగంగా ఏడు చోట్ల ఆస్తుల స్వాధీనం, హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా రసూల్ పురా జంక్షన్ నాలుగు లేన్ల రహదారి విస్తరణకు 26 చోట్ల ఆస్తుల సేకరణ, ఆర్కే పురం జంక్షన్‌లో 10 చోట్ల ఆస్తుల స్వాధీనం, కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్4లో రూ. 5 కోట్లతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, రేతిబౌలి, నానల్‌నగర్ ఫ్లై ఓవర్ నిర్మాణంలో 106 చోట్ల ఆస్తుల సేకరణ అంశాలపై చర్చించి సభ్యులు ఆమోదం తెలపనున్నారు. వీటితో పాటు ఫలక్‌నుమా ఆర్వోబీ, 33 ఏండ్లకు పైబడి లీజు చెల్లించకుండా చాచా నెహ్రూపార్కులో స్పోర్ట్స్ గ్రౌండ్‌లో తిష్ట వేసిన సాయిబాబా అంశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. రూ.12 కోట్లలో ఫతేనగర్ బ్రిడ్జి పునరుద్ధరణ, ఖైరతాబాద్ జోన్‌లో 10 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లకు టెండర్ల ఆహ్వానం, పర్యాటక స్థలాలైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, క్లాక్ టవర్‌లో రూ.2.7 కోట్ల పారిశుధ్య పనుల నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించేందుకు సిద్ధం చేసినట్లు తెలుస్తుంది.



హైదరాబాద్ వార్త

# వామ్మో..న్యుమోనియా!

**-చలి తీవ్రతతో వెంటాడుతున్న వ్యాధులు**
**-న్యుమోనియా లక్షణాలతో ఆస్పత్రుల బాట**
**-పెరుగుతున్న గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు**
**-జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన**





**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

చలితీవ్రత పెరగడంతో న్యూమోనియాతో వణికిపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులను పరిశీలిస్తే ప్రతి పదిమందిలో కనీసం రెండు న్యూమోనియా కేసులే ఉంటున్నాయి. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు ఈవ్యాధి బారిన అధికంగా పడుతున్నారు. పలువురు మృత్యువు బారినపడుతున్నారు. ప్రభుత్వ పరంగా వైద్యసేవలు అతంత మాత్రమే కావడంతో పేదలు బాధితులవుతున్నారు. దగ్గు, గొంతు నొప్పి,చెవి ఇన్‌ఫెక్షన్లన్ను ,న్యూమోనియా,బ్రాంకైటీస్, ఆస్తమాతోపాటు శ్వాసతీసుకోవడానాకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిలోఫర్‌లో కూడా గత వారం నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. సాధారణ రోజుల్లో 600వరకు ఓపి ఉంటే అది వెయ్యికి దాటింది. అందులో సుమారు 50-100కేసుల న్యూమోనియా లక్షణాలతో ఉంటున్నట్లు తెలుస్తుంది. కేవలం నిలోఫర్‌మాత్రమే కాకుండా గాంధీ, ఉస్మానియా,ఫీవర్ ఆసుపత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది. ఈవ్యాధిబారిన పడేవారిలో పెద్దల్లో మద్యపానం, ధూమపానం, సమాయనికి ఆహారం తీసుకపోవడం వల్ల ఈవ్యాధి వస్తుండగా,చిన్నారుల్లో వ్యాధి నిరోదకశక్తి తక్కువగా ఉండటం వల్ల,టీకాలు సరిగా వేయించకపోవడం వల్ల సమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రధానంగా గాలీనీరు ద్వారా ఇది సక్రమిస్తుంది. చిన్నారుల్లో పీల్చే గాలి,తాగే నీరు ద్వారా వా ్యధికారక బ్యాక్టీరియా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేరతుంది.అప్పుడు ఊపిరితిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవయవాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

### నాలుగు రకాలుగా సోకే అవకాశం..

వ్యాధి తీవ్రతను బట్టి నాలుగురకాలుగా విభజించారు. బ్యాక్టీరియల్ నియోనియా,వైరల్ న్యూమోనియా శ్వాశకోస సంబంధిత న్యూమోనియా, ఫంగల్ న్యూమోనియా. బ్యాక్టీరియా వ్యాధి సాధారణంగా వచ్చేంది. దీనివల్ల శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తాయి. ఇన్‌ఫ్లూయిజా ఏ,బి వ్యాక్సిన్లతో నివారించవచ్చు. శ్వాసకోస న్యూమోనియా శుభ్రంలేని ఆహారం, ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఫంగల్ నియోనియా విషజ్వరం వచ్చినప్పుడు ఫంగస్‌ల కారణంగా వస్తుంది. ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది పడటం, వాంతులు అలవుతుంటే మాత్రం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించి ఇచ్చే పీవీసీ వ్యాక్సిన్లు అందుబాటులో లేవు. వీటిని కొనుగోలు చేయాలంటే కనీసం 2వేల నుంచి 4వేల వరకు ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో వీటిని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుండగా,మన దగ్గర మాత్రం ఇంకా అందుబాటులో రాలేదు. దీంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను అశ్రయించాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సగటున రూ.5వేల నుంచి 7వేల వరకు ఖర్చవతుంది. చలితీవ్రత పెరగడం,కేసుల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించిన చికిత్సలపై దృష్టి సారించి ప్రాణాపాయం నుంచి కాపాడాల్సిన ఆవశ్యకత ఉంది.

### ఈజాగ్రత్తలు అవసరం..

-ఈకాలంలో పొగమంచు ఎక్కువ. ఫలితంగా గాలిలో కాలుష్యంపైకి పోదు. వాకింగ్‌కు వెళ్ళేవారు దీనిబారిన పడి వివిధ శ్వాసకోశ వ్యాధులకు గురవుతారు. బాగా ఎండవచ్చాక నగకకు వెళ్ళాలి. ఉన్నిదుస్తులు, చేతులకు తొడుగుల, ముక్కు,చెవులు మూసేలా ముసుగుల్లాంటివి ధరించడం వల్ల చల్లధనం నుంచి కాపాడుకోవచ్చు. సాయంత్రం సమయాల్లో వ్యాయామం చేయడం మంచింది.

-పిల్లలను బడులకు పంపే ముందు ఉన్నిదుస్తులు,షూ,చేతులకు తొడుగులు,కాళ్లు చేతులకు కప్పిఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే -నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, ఎన్ఐసీయూ ఉన్న శిశువులు,అప్పుడే పుట్టిన శిశువుల పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా వారిని తాకకూడదు.

-గర్భిణులు,అయిదేళ్లలోపు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి ఉదయం,సాయంత్రం వేళ్లలో బయటకు తిరగకుండా చూసుకోవాలి.

-అవయవ మార్పిడి చేసుకున్న వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉటుంది. చలిలో తిరగడం వల్ల ఇలాంటి వారు త్వరగతిన వైరల్ వ్యాధులభారిన పడతారు. బయటకు వచ్చేటప్పుడు ముక్కు,నోరు,చెవులు, కప్పే మాస్కులను ధరించాలి. ఉన్ని దుస్తులను వేసుకోవాలి.

-ఎయిడ్స్,క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగుల్లో వ్యాధి నిరోదశక్తి తక్కువ,చలిలో తిరగడం వల్ల శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది.

-బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు కాళ్లు,చేతులు, ముఖ్యం సబ్బుతో కడుక్కోవడ మంచింది. ఒకరి నుంచి మరొకరికి వైరల్ వ్యాధులు సోకకుండా చూసుకోవచ్చు.

-తుమ్మినప్పుడు,దగ్గినప్పుడు చేతి రుమాలు ముక్కు,నోటికి అడ్డంగా పెట్టుకోవాలి. మరుగుదొడ్లను వినియోగించాక సబ్బుతో చేతులు కాళ్లు కడుక్కోవాలి.

-పెంపుడు జంతువులను తాకినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. భోజనం వండే సమయంలో శుభ్రత పాటించాలి.

-సాధ్యమైనంత వరకు చల్లని పదార్థాలు, పానియాలకు దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు..

పిల్లలు,వృద్ధులు,న్యూమోనియా,స్వైన్‌ఫ్లూ సోకకుండా వ్యాక్సిన్లు తీసుకోవాలి.

# దసరా నాటికి ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి : మంత్రి కోమటిరెడ్డి

## -బిటి రోడ్డు పనులు ప్రారంభం .. స్థానికుల హర్షం



ఉప్పల్ నారపల్లి కారిడార్ రహదారిలో బిటి రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్లు దృశ్యం.

**ఉప్పల్, నవంబరు 19 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను మోక్షం లభించింది. ఎట్టకేలకు బుధవారం రాత్రి ఎలివేటెడ్ కారిడార్ పనులను ఆర్అండ్‌బి అధికారులు ప్రారంభించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు,ప్రయాణికులకు మరో శుభవార్త చెప్పారు. వచ్చే దసరా నాటికి ఉప్పల్ నుంచి నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ 2026 దసరా నాటికి పూర్తి చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా బుధవారం ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి వెంటనే బిటి రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ వరంగల్ మార్గంలో అధికారులు బుధవారం నుంచి బి.టి రోడ్డు పనులు మొదలు పెట్టారు. ఉప్పల్ వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి,మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామని అధికారులు తెలిపారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందనీ,మేడారం జాతర ప్రారంభం వరకు నాణ్యమైన బి.టి రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. బిటి రోడ్డు పనులు,ఎలివేటెడ్ కారిడార్ పనులు పొద్దున,రాత్రి షిఫ్టుల వారిగా శరవేగంగా కొనసాగుతున్నాయనీ, ఇచ్చిన మాట ప్రకారం,రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు.

**స్థానికుల హర్షం :**

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌తో ఇబ్బందులు పడుతున్న స్థానికుల సమస్య కొంత వరకు నెరవేరింది. గుంతల రోడ్ల స్థానంలో కొత్త బిటి రోడ్డు వేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 8 సంవత్సరాలుగా గుంతల రోడ్లతో ఇబ్బంది పడ్డామని, కొత్త రోడ్ల కారణంగా సమస్య పరిష్కారం అయ్యిందని, కారిడార్ కూడా త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.



శరవేగంగా సాగుతున్న నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు దృశ్యం.

# హరేకృష్ణ స్వర్ణదేవాలయ బ్రహ్మోత్సవాలు



హరేకృష్ణ స్వర్ణదేవాలయ బ్రహ్మోత్స వాల్లో దృశ్యాలు

**నాంపల్లి, నవంబరు 19 ప్రభాతవార్త :**

నవంబరు 14 శుక్రవారం కన్నులపండువగా ప్రారంభమైన హరే కృష్ణ స్వర్ణదేవాలయ ఆరురోజుల వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తజన హృదయాల్లో ఆధ్యాత్మికతను ప్రోదిగొల్పి అంబరాన్నంటి ఈరోజు మహాపూర్ణాముతి, మహాచూర్ణాబిషేకాలతో నేత్రపర్వంగా ముగిసా యి. ఉదయం మహాపూర్ణాహుతి, ఉత్సవర అభిషేకం, చక్రస్నానం పూజాది కార్యక్రమాలతో దేవాలయ పరిసరాలు గోవింద నామ స్మరణతో మార్మోగాయి. ముఖ్యంగా ఈ బ్రహ్మోత్సవాల్లో 108 కలశాల మహాచూర్ణాభిషేకం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేద మంత్రోచ్చారణ, హరినామ సంకీర్తనల మధ్య పవిత్ర కలశాలతో అభిషేకాలు జరుపగా దేవతలకు పంచామృతం, పంచగవ్య, ఫలరసాలు, వనమూలికల చూర్ణాలు, పుష్పాలు, ఔషధ ద్రవ్యాలు, నవరత్నాలతో గంగా యమునా సహిత సప్త పవిత్రనదుల జలాల తో అభిషేకాలు నిర్వహించి చివరల్లో భక్తులపై పవిత్రజలాలు కురిపించి పవిత్రత చేకూర్చారు. సాయంత్రం దేవతా ఉద్యాసనం, శ్రీపుష్పయాగం, అనంతరం శ్రీ రాధాగోవిందులు, శ్రీ లక్ష్మీనర సింహ స్వామి, శ్రీనితాయి గౌరంగ, శ్రీల ప్రభుపాదుల వారికి మహా చూర్ణాభిషేకం ఘనంగా నిర్వహించారు. రాత్రి మహా సంప్రోక్షణ, మహా పూర్ణాహుతితో ఉత్సవాలు విజయవంతంగా ముగిసా యి. హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ, స్వామివారి దివ్యానుగ్రహంతో బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయని, ఇందుకు సహకరిం చిన భక్తులకు, సేవకులకు, ప్రభుత్వశాఖలకు, పోలీసులు, మీడి యాకు ప్రభూజీ ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ సాథి రోల్ మోడల్‌గా నిలవాలి

## జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్




సమావేశంలో మాట్లాతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రారంభించిన సీనియర్ సాథి రాష్ట్రానికి రోల్‌మోడల్‌గా నిలవాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో సీనియర్ "సాథి"ని కలెక్టర్ తో కలసి ప్రారంచారు. దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, యంగిస్తాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ సాథి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ యువత సమయం లేక సీనియర్ సిటిజన్స్‌తో చూడలేక కొంత మంది కుటుంబ కారణాలతో సీనియర్ సిటిజన్స్ దూరం పెడుతున్నారని వారి విలువలు, అనుభవాలు యువత తప్పక పంచుకో వాలన్నారు. వృద్ధులు సైబర్ నేరాల లలో మోసపోకుండా చూడాలని ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని అన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, వృద్ధులతో ఆ ఇంట్లో వారంతా వారి అనుభవాన్ని పంచుకునేవారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో స్థాపించిన సీనియర్ సాథి రోల్ మోడల్ కావాలని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించాలని యాంగిస్తాన్ నిర్వహకులకు మంత్రి సూచిం చారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రభుత్వం స్నేహ పూర్వకంగా ఉందని అలాగే వృద్ధులకు సంబంధించిన కేసులపై న్యాయం జరిగేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటం జరుగుతుందని వృద్ధులకు అండగా నిలవాలని అన్నారు. అదేవిధంగా ఈ రోజులలో కల్చర్, కమ్యూనిటీ వాల్యూస్ తగ్గిపోతున్నాయని వృద్ధుల యొక్క అనుభవాలు, విలువలు తప్పక పంచుకోవాలని అన్నారు. హైదరాబాద్‌లో వృద్ధులపై డైకేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు రాజేందర్, యంగిస్తాన్ నిర్వహకులు అరుణ్,పార్థసారథి, సీనియర్ సిటిజన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# లిఫ్టులో ఇరుక్కొని ఐదేళ్ల బాలుడు మృతి

**జూబ్లీహిల్స్, నవంబరు 19, ప్రభాతవార్త:** లిఫ్టులో అయిదేళ్ల బాలుడు ఇరుక్కొని మృతిచెందిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. స్థానికుల కథనం ప్రకారం.. అమీర్‌పేట ఎల్లారెడ్డగూడలోని కీర్తి అపార్ట్‌మెంట్స్‌లో రామోజీ ఫిలిం సిటీలో సెక్యూరిటీ అధికారిగా పనిచేస్తున్న నర్సీనాయుడు, ఐశ్వర్య అయిదో అంతస్థులో నివసిస్తున్నారు. కాగా బుధవారం సాయంత్రం వారి రెండో కుమారుడైన హర్షవర్ధన్(5)ను తీసుకొని తల్లి ఇంటికి వచ్చింది. లిఫ్టులో ఎక్కి అయిదో అంతస్థుకు లిఫ్టులో వెళ్లారు. లిఫ్టు డోరు తీసుకొని తల్లి బయటకు రాగా కుమారుడు వెనుక బయటకు వచ్చేందుకు ప్రయత్నించాడు. అదే క్రమంలో లిఫ్టు డోరు ఒక్కసారిగా పడిం ది. దీంతో బాలుడు లిఫ్టు మధ్యలో చిక్కుకున్నాడు. అదే సమయంలో కింది అంత స్థులో మరొకరు లిఫ్టును నొక్కడంతో బాలుడి తల డోరు బయటకు రాగా శరీర భాగం లిఫ్టులో లోపలి భాగంలో చిక్కుకుపోయింది. ఇది గమనించిన తల్లి కేకలు వేయడంతో చుట్టుపక్కలు వారు వచ్చి లిఫ్టును నిలిపివేశారు. స్థానికుల సాయంతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాలుడిని రక్షించి స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు బాలుడు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. దీంతో చిన్నారి తల్లి గుండెలు అవిసేలా రోదించింది. మధురానగర్ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చేందుకు సిఎం కృషి : మంత్రి శ్రీధర్‌బాబు

## - మణికొండలో రూ.121.కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం



మణికొండ మున్సిపల్ నూతన భవనంను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లు.

**నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త :**

హైదరాబాద్ మహానగరంను విశ్వ నగరంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేయింబవళ్లూ కృషి చేస్తున్నారని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రూ.18.40.కోట్లతో నిర్మించిన నూతన మున్సిపల్ భవనంను, రూ.3.05కోట్లతో నిర్మించిన క్రికెట్ స్టేడియంను, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. అలాగే రూ.99.50.కోట్లతో పందెన్ వాగుపై స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణంకు శంఖుస్థాపన చేశారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభావేదిక పైనుంచి మంత్రి మాట్లాడుతూ ఎన్నికల వేళ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు సీఎం నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 200.యూనిట్ల వరకు ఉచిత కరెంటును అమలు చేస్తున్నామని వివరించారు. పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో ఒక్కటంటే ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, రేషన్ షాపుల నుంచి సన్నబియ్యంను పంపిణీ చేస్తున్నామని,70.వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చామని తెలిపారు. హైదరాబాద్‌కు గతంలో కాంగ్రెస్ పాలనలోనే గోదావరి నీటిని తీసుకు వచ్చి ప్రజల దాహార్తిని తీశామని, పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో ఒక్క కొత్త నీటి పతకంను కూడా నగరానికి తీసుకు రాలేదన్నారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే గోదావరి నుంచి మరో 3.టిఎంసిల నీటిని తరలించే పనులు చేస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నిరంతరం కష్టపడుతున్నారని, నిత్యం సమస్యలు పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని సీఎంను, నన్ను కలుస్తున్నారని తెలిపారు. మణికొండ ప్రజలను వరద నీటి ఇబ్బందుల నుంచి శాశ్వతంగా తప్పించేందుకు ఏకంగా రూ.100.కోట్లను తీసుకు వచ్చారని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ తాను మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు అన్నీ కుగ్రామాలుగా ఉండేవని, 17.ఏళ్ల కాలంలో అన్నీ రాజధాని నగరాన్ని తలదన్నే స్థాయిలో అభివృద్ధి జరిగాయని, ఇది చూసి గర్వపడుతున్నానని తెలిపారు. నా హయాంలో నా రాజేంద్ర నగర్ నియోజకవర్గం వేగంగా అభివృద్ధి జరిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ ఒక్క టర్మ్ మణికొండను మున్సిపాలిటీగానే కొనసాగించాలని, ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలను, 100.పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, కమీషనర్లు ప్రదీప్ కుమార్, కృష్ణమోహన్‌రెడ్డి, శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కావ్య శ్రీరాములు, హైమాంజలి అనిల్ కుమార్, పద్మారావ్, నవీన్, సాగర్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, సహకార సంఘం చైర్మన్ టి.కృష్ణ, నాయకులు కె.రామకృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.నర్సిహ్మా, క్యాతం అశోక్ యాదవ్, వినోద్ కుమార్, రాము, సీతారాం ధూళిపాళ, ఉపేంద్రనాథ్‌రెడ్డి, వంశీ, కుమార్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ఫోటో ప్రదర్శన

**చార్మినార్, నవంబరు 19 ప్రభాతవార్త :** ప్రపంచ హెరిటేజ్ వారోత్సవాలు సందర్భంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను సృష్టి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్.రమేష్ కుమార్,సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్ ఆర్.బి.నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సృష్టి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్.రమేష్ కుమార్ సేకరించిన 40 చారిత్రక కట్టడాలకు సంబంధించిన 120 అరుదైన చిత్రాలను ఫోటో ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. గోల్కొండ కోట,మహేశ్వరం ప్యాలెస్,నాంపల్లి హిల్ ఫోర్టు,పురానీహవేలీ,జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్,యాకుత్ మహల్,సిటీ కళాశాల భవనంతో పాటు ఎన్నో చారిత్రక కట్టడాల కు సంబంధించిన చిత్రాలు ఎగ్జిబిషన్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా సృష్టి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్.రమేష్ కుమార్ మాట్లాడుతూ సాలార్ జంగ్ మ్యూజియంలో ఇప్పటి వరకు పదమూడు సార్లు పలు అంశాలకు సంబంధించిన ఫోటో ప్రదర్శనలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్‌అలీ బాక్రీ, సీనియర్ పాత్రికేయులు గయాస్ ఉద్దీన్, రిటైర్ట్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ బాబు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సృష్టి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్.రమేష్ కుమార్



ఎగ్జిబిషన్‌లోని అరుదైన చిత్రాలు

## రైతుల అభ్యున్నతి కోసం పాటుపడాలి -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని సన్మానిస్తున్న చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ తదితరులు

**మలక్ పేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** రైతుల అభ్యున్నతి కోసం పాటుపడాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సలీం నగర్ లో నివసిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి నివాసానికి విచ్చేసి ఆమెకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి , టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ దంపతులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ చెకోలేకర్ లక్ష్మీ మాట్లాడుతూ హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్లలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వివరించారు. అదేవిధంగా మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి మంచి మద్దతు ధరను అందించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

### మల్కాజిగిరి డివిజన్‌లో సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**నేరేడ్ మెట్, నవంబర్ 19ప్రభాతవార్త:** మల్కాజ్గిరి డివిజన్ రాధాకృష్ణ నగర్‌కు చెందిన జయంతి లాల్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి చేసిన దరఖాస్తు మేరకు రూ.2 లక్షల ఎల్‌ఓసి మంజూరు అయింది. బోయిన్‌పల్లి క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కలిసి బాధితుడికి ఎల్‌ఓసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల వైద్య చికిత్సకు సీఎం సహాయనిధి ఆపన్న హస్తంలా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ వెంకన్న, చిన్న యాదవ్, నవీన్, మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, సుమన్ గౌడ్, సుమన్ సింగ్ పాల్గొన్నారు.

### కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ



**మల్కాజిగిరి నవంబర్ 19ప్రభాతవార్త:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంత పూరి కాలనీ లో 20 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వసంత పూరి కాలనీ అసోసియేషన్ సభ్యులు మధుసూదన్ రావు, శివరామ్,యాదగిరి రెడ్డి,హరి గోపాల్, యోగేశ్వర్,జైహింద్, లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యమూర్తి, బాబు సత్యనారాయణ సంపత్ రావు, కిషోర్, శ్రీనివాస్, గద్వాల జ్యోతి,బ్రహ్మయ్య, రాము, రత్నభూషణ్ రావు, రామ కృష్ణ,అరుణ్, తదితరులు పాల్గొన్నారు

### అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి : లచ్చిరెడ్డి



జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం నవంబర్.19.ప్రభాతవార్త.** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి మరియు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వీ కర్ణన్‌కు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్ల నిర్మాణం, సంక్షేమ సంఘం భవనాల నిర్మాణం,వీధి దీపాలు, పార్క్ అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ గారు కమీషనర్ గారిని కోరడం జరిగింది. సాహనుకూలంగా స్పందించిన కమిషనర్ డివిజన్ అభివృద్ధికి అతి త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

### నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగించాలి




భోజనం వడ్డిస్తున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ హాజరై ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సత్కార్యానికి ప్రత్యేకంగా ముందడుగు వేసి సేవా భావంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు ఉపేందర్‌సింగ్ వారి బృందానికి అభినందనలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం, ఆకలితో ఉన్న వారికి అన్నదానం అందించడం అనేది అత్యున్నతమైన పుణ్యకార్యం అన్నారు.ఈ సేవా కార్యక్రమం మరింత విస్తరింప చేయాలని, మరెంతో మంది సేవాభావంతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుర్వి వెంకటేష్‌గౌడ్, కొత్తపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్‌కుమార్, నాయకులు వగ్గుల సుందర్‌నారాయణ, రింకుగౌర్, సాయిపాటిల్ పాల్గొన్నారు.



ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఇందిరా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేరేడ్‌మేట్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తాలో ఇందిరామ్మ విగ్రహనికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, గ్రేటర్ ఒబిసి సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు




ఇందిరా గాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్



ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కే.శశిధర్‌రెడ్డి, బద్దుల వేణుగోపాల్‌యాదవ్, వేణుగోపాల్‌గౌడ్



ఉప్పల్‌లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బడంగ్ పేట్ లో కేకు కట్ చేస్తున్న చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, యెల్మెటి అమరేందర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి: చిత్రంలో నవారు మల్లారెడ్డి, సేనావత్ బాలు నాయక్, బాల్ నింగని జంగయ్య, టేకుల సుధాకర్ రెడ్డి తదితరులు

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

**నేరేడ్ మెట్‌లో**

**నేరేడ్‌మెట్, నవంబర్ 19:ప్రభాతవార్త :** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు, మాజీ కౌన్సిలర్ ఇందిరా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేరేడ్‌మేట్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి. చంద్రశేఖర్, యాప్రాల్ చంద్రశేఖర్, గోకుల్ కుమార్, కుట్టి శీను, రాఘవన్, ప్రభ, యాది చెన్నారెడ్డి, మహేష్ రాజు, మహేష్ యాప్రాల్, కృష్ణ, సప్తగిరి కాలనీ రాజేష్, ఎం. శంకర్రావు, చార్లీ, అజయ్ కృష్ణ, నర్సింగ్ రావు, సంతోష్, సురేంద్ర, అర్వ రాజు,మహిళా నాయకురాళ్లు సుదా, మల్లిక, సుధా నాయుడు, లక్ష్మి, విజయలక్ష్మి, యాప్రాల్ విజయలక్ష్మి,కోటేశ్వరి, శ్రీలత మరియు యువనేతలు జీడీ చరణ్, అజయ్,మోలాలి,మణికంఠ,రఘు,అజయ్ రాజ్ పాల్గొన్నారు.

**మల్కాజిగిరిలో**

**మల్కాజిగిరి నవంబర్ 19ప్రభాతవార్త:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్ జి ఎన్ వి సతీష్ కుమార్ డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ సత్యమూర్తి,సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ,కుట్టి శ్రీనివాస్, మైనార్టీ నాయకులు సయ్యద్ మబ్బు, ఫరీద్ సామాజి శంకర్,బ్రహ్మయ్య,ఇందిరా ప్రియదర్శిని,ఆశా, ప్రభా, శారద, ఆగమయ్య కొండగౌడ్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

**గ్రేటర్ ఒబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ ఆధ్వర్యంలో**

**మలక్ పేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ పేర్కొన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రేటర్ ఒబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బొల్లు కిషన్ విచ్చేసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అజంపుర డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, నాయకులు పందిరి రాము తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో**

**సైదాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ జయంతిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివంగత ఇందిరా గాంధీ తన జీవితాంతం గరీబీ హఠావో నినాదంతో పేదల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దిల్‌సుఖ్‌నగర్‌లో..**

**ఎల్.బి.నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు బుధవారం దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్ చౌక్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. . గడ్డిఅన్నారం డివిజన్ ప్రెసిడెంట్ బద్దుల వేణుగోపాల్‌యాదవ్, బ్లాక్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్ గణేష్‌నాయక్, సునీల్‌బాబు, వేణుగోపాల్‌గౌడ్, తోడ్డి గోవర్ధన్, బాబుగౌడ్, విజయ్, సాయికుమార్, సురేష్, వెంకటేష్‌చారీ, అజయ్, జితేందర్, వేణు, డేనియల్, యాదయ్య, లక్ష్మీనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో**

**ఉప్పల్, నవంబరు 19 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు బుధవారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజితరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎం.డి.తౌఫిక్, కంది ఆగిరెడ్డి, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి,చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, బిక్కుమళ్ల అంజయ్య గుప్త, కృష్ణారెడ్డి, బజారు జగన్‌గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, లుకాస్, జలీల్‌పాషా,చిలుకానగర్, ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ,నాచారం డివిజన్ అధ్యక్షులు ఎం.రాజేష్ ముదిరాజ్,ఎం.డి.రఫీక్, బాకారం లక్ష్మణ్, శ్రీకాంత్‌గౌడ్, విజయ్‌కుమార్, జలీల్‌పాషా, గణేష్‌నాయక్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి, కంది శ్రవణ్‌రెడ్డి, గరిక సుధాకర్, వల్లపు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**వనస్థలిపురం. నవంబర్.19.ప్రభాతవార్త** వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మందుల కొరత మీద పలు సమస్యలు సుధీర్ రెడ్డికి వివరించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి హాస్పిటల్ కు ప్రతినిత్యం 1200 మంది ఔట్ పేషెంట్లు,ఈ.హెచ్.ఎస్.వారు 200 మంది,నెలకు దాదాపు 300 డెలివరీలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.అత్యంత రద్దీగా ఉండే హాస్పిటల్ నందు ఇదొకటి అని అన్నారు.దాదాపు మూడు నెలల క్రితం ప్రజాఅవసరాల దృష్ట్యా సి.టీ.స్కాన్ యంత్రం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.సి.టీ.స్కాన్ కోసం నూతన ట్రాన్స్ఫార్మర్స్ అవసరం ఉన్న నేపథ్యంలో సుధీర్ రెడ్డి స్థానిక ఎలక్ట్రిక్ డి.ఈ.కి ఫోన్ చేసి నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే హాస్పిటల్ నందు పేషెంట్స్ కోసం లిఫ్ట్ కూడా మంజూరు అయింది అని అతి త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని అన్నారు.అలాగే హాస్పిటల్ ఆవరణలో ప్రజల సౌకర్యం కోసం ఫార్మసీ మరియు రక్త నమూనా సేకరణ కోసం స్థలం కేటాయించిన నేపథ్యంలో అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.



ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హాస్పిటల్ నందు మందుల కొరత మీద హాస్పిటల్ సిబ్బంది మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్పిటల్ కు వచ్చే పేషెంట్స్ అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అతి త్వరలోనే సి.టీ.స్కాన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్లు దామోదర్,జయమాల,రాజన్,అనిల్ కుమార్,వినయ్ కుమార్,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,మాధవరం నర్సింహా రావు,ముద్దగోని సతీశ్ గౌడ్,పొగుల రాంబాబు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి : డిప్యూటీ మేయర్

**తార్నాక, నవంబర్ 19 ప్రభాతవార్త :** వరుసగా కురిసి వానలకు తార్నాక డివిజన్‌లో రోడ్లు గుంతల మయంగా మారాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని జీహెచ్ఎంసీ అధికారులకు డిప్యూటీ మేయర్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి ఆదేశించారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం తార్నాక డివిజన్ స్ట్రీట్ నెం.1తో పాటు పలు చోట్ల డిప్యూటీ మేయర్,టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తూ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడ చూసినా రోడ్లన్ని గుంతలమయంగా మారాయని ఎన్నికల కోడ్ కారణంగా చేయలేక పోయామని త్వరలో అసరమైన చోట్ల రోడ్లు వేయనున్నట్లు వెల్లడించారు. గుంతలమయంగా మారిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపిస్తామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కొత్తరోడ్లను కూడా వేయబోతున్నట్లు చెప్పారు. అందుకు నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. అదేవింగా వీది లైట్లు, విద్యుత్ పోల్స్‌లను,



రోడ్ల సమస్యను తెలుసుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

డ్రైనేజీ పైపులను మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు (ఎఫ్ఎస్‌సీటి) అధ్యక్షులు నాగార్జుననగర్ కాలనీలో విద్యుత్ పోల్స్ వంగిపోయాయని, ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలతో తరుచు విద్యుత్ అంతరాయం ఏర్పాడుతుందని డిప్యూటీ మేయర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డిసి.ఆంజనేయులుతో పాటు ఇతర జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ చిన్న చెరువులో చేపలు మృత్యువాత

**-చెరువులోకి మురుగునీరు .. కాలనీవాసుల నిరసన**

**రామంతాపూర్, నవంబరు 19 ప్రభాతవార్త :** రామంతాపూర్ చిన్న చెరువులో కలుషిత నీటి కారణంగా వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి. మృతి చెందిన చేపలతో చెరువు పరిసరాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. చెరువులో కలుషిత నీరు కలువడం వల్లే చేపలు మృతి చెందినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్ చిన్న చెరువులో గత వర్షాకాలంలో భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో స్థానిక గంగపుత్ర నేతలు భారీ ఎత్తున చేపలను తెచ్చి వదిలిపెట్టారు. కాగా కొద్ది రోజుల నుంచి కొందరు స్థానికులు మురుగునీటిని చెరువులోకి వదిలిపెట్టారు. దీంతో చెరువులో వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ శాఖ డిఇ రామకృష్ణ, ఎఇ పుద్వీ, గంగపుత్ర సంఘం నేతలు విజయభాస్కర్ గంగపుత్ర, పూస సత్తయ్య, గంగాధర్ తదితరులు బుధవారం చెరువు వద్దకు చేరుకుని చనిపోయిన



రామంతాపూర్ చిన్న చెరువులో మృతి చెందిన చేపలను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డిఇ రామకృష్ణ, స్థానిక నేతలు

చేపలను పరిశీలించారు. దీనిపై ఉప్పల్ మున్సిపల్ అధికారులు సమాచారం అందించారు. వారికి నోటీసులు అందజేస్తామని తెలిపారు. చెరువులో గుర్రపు డెక్క పేరుకుని పోయిందని, చెరువు అభివృద్ధిని పట్టించుకోవడం లేదని పలువురు గంగపుత్రులు ఆరోపించారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి

**ఉప్పల్, నవంబరు 19 ప్రభాతవార్త :** నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు నేతలు బుధవారం ట్రాఫిక్ డిసిపిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గోసుల, ఒంపు లక్ష్మయ్య ,డాన్ బిక్షపతి, గోలి కృష్ణ తదితరులు మాట్లాడుతూ నాగోల్ నుండి ఉప్పల్‌కు వచ్చే దారిలో నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, మెట్రో స్టేషన్ వద్ద నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న యూటర్న్ మరో చోట ఏర్పాటు చేయాలని, శిల్పారామం హెచ్ఎండిఏ



నాగోల్ మెట్రో వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని డిసిపికి వినతి పత్రం సమర్పిస్తున్న ప్రజావాణి సంస్థ ప్రతినిధులు

వైపు ఉన్న సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. రామంతాపూర్ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. దీనిపై ట్రాఫిక్ డిసిపి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ నాగరాజు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి సచిన్ సావంత్‌ను కలిసిన ఏఎంసి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్



రాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జి సచిన్ సావంత్‌ను సన్మానిస్తున్న ఏఎంసి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

**సైదాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంఛార్జిగా నూతనంగా నియమితులైన సచిన్ సావంత్‌ను హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తుందన్నారు. అభివృద్ధిలో దేశంలోని ఇతర రాష్ట్రాకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

### భక్తిశ్రద్ధలతో పరమశివుడికి రుద్రాభిషేకం



పూజలో పాల్గొన్న లింగాల నాగేశ్వరరావు

**ఎల్.బి.నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:** కొత్తపేట ఓల్డ్‌మారుతినగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయస్వామివారి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శివుడికి వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య మహా రుద్రాభిషేకం నిర్వహించారు. లక్ష బిల్వార్చన పూజ, కార్తీక దీపోత్సవం, మహా లింగార్చన, రుద్రాభిషేకం, మహా జ్యోతిర్లింగార్చన, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు కొనసాగాయి.ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్వాహకులు లింగాల నాగేశ్వరరావు, మురళీధర్‌రావు, రాయుడు, మల్లేశం, సత్యనారాయణ, సుబ్బారెడ్డి, రామకృష్ణ, రాజనాల జగన్నాథం, ప్రధాన అర్చకుడు గుండెపుడి సుధీర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా రుద్రాభిషేకం



ఉప్పల్ శ్రీరామచంద్రస్వామి ఆలయంలో రుద్రాభిషేకం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ నేతలు

**ఉప్పల్, నవంబరు 19 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని ప్రసిద్ధ శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మాస శివరాత్రి సందర్భంగా శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ రామలింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం, నంది ప్రదోషం, ప్రాయశ్చిత, లక్షవర్తీ దీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు మోత్కూరు రాఘవదాసు కృష్ణ శర్మ (దేవి ప్రసన్న శర్మ) ఎం.వి.శర్మ, ప్రసాద్‌శర్మ, విజయేంద్ర హరీష్ కుమార్‌శర్మ, అక్షయ్‌శర్మ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు.



జయగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణం లక్ష దీపోత్సవ కార్యక్రమం కార్తీక మాస సందర్భంగా ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి మంత్రం స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.మైనంపల్లి హనుమంతరావును ఆలయ చైర్మన్ బాలరాజు యాదవ్ ఘనంగా

### సుబ్రమణ్యంనగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సుబ్రమణ్యంనగర్ కాలనీ పార్కులో రూ.6.86 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ ఓపెన్ జిమ్‌ను స్థానికులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమర్నాథ్‌రెడ్డి, కాలనీవాసులు నేరెళ్ల ప్రసాదరావు, శేషగిరిరావు, సత్యనారాయణ రాజు, మాధవరావు, రఘురాంరెడ్డి, శర్మ, డి.వి.రావు, ప్రమీల, రాజలక్ష్మి, బాల త్రిపుర సుందరి, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

### బోడుప్పల్‌లో స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి



బోడుప్పల్లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , కొత్త కిషోర్ గౌడ్ ,మాజీ కార్పొరేటర్లు తదితరులు

**బోడుప్పల్ , నవంబర్ 19 ప్రభాతవార్త ;** భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి బోడుప్పల్ ఇందిరా నగర్ లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ , గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ , భూక్య సుమన్ నాయక్ ,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి ,చీరాల నరసింహ్మ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోగుల వీరారెడ్డి ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. హరినాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తున్న మాజీ మేయర్ అమర్ సింగ్ , కుర్ర శివకుమార్ గౌడ్ , మాజీ కార్పొరేటర్లు తదితరులు

**మేడిపల్లి ,నవంబర్ 19 ప్రభాతవార్త :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు బండారి మంజుల రవీందర్ ,బండి రమ్య సతీష్ గౌడ్ , పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి , బొడిగె స్వాతికృష్ణ గౌడ్ , కె సుభాష్ నాయక్ , మాజీ ప్రజా ప్రతినిధులు ,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభ శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.